పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 శనివారం 26-09-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత

యశోదా ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్!



- యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డి
- అరగంట పాటు ఆసుపత్రిలో గడిపిన వైద్యులు
- మెదడు పనితీరు సాధారణ స్థితికి రావాల్సి ఉందన్న వైద్యులు

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై - మిగతా 2 లో

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు



- సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అన్న కిషన్ రెడ్డి
- నాలుగు రాష్ట్రాలతో పాటు ఎన్టీపీసీకి బొగ్గు సరఫరా చేస్తోందని వెల్లడి
- కేసీఆర్ పాలనలో సింగరేణిని రాజకీయ వేదికగా మార్చేశారని మండిపాటు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి సంస్థను తీవ్రంగా మోసం చేశారని కేంద్ర - మిగతా 2 లో

# హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా రేవంత్ సర్కార్..!

- హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ
- హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.
- ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

2లో



హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని

# సీఎం విజయ్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

- కరూర్ బాధితుల నియామకాలు రద్దు
- తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చే జీవోను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు
- ఈ నియామకాలు రాజ్యాంగంలోని సమానత్వ, సమాన అవకాశాల హక్కులకు విరుద్ధమని వ్యాఖ్య
- ప్రభుత్వ ఉద్యోగాలను విషాదాలకు పరిహారంగా ఇవ్వలేమన్న కోర్టు



2లో

కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ నియామకాలు రాజ్యాంగంలోని

## కేసులు ఎత్తివేయకుంటే: కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక




- ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని సీజేపీ ఆరోపణ
- ఢిల్లీ వెలుపల నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్
- అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలన్న కాక్రోచ్ జనతా పార్టీ
- హామీలు అమలు చేయకుంటే తదుపరి చర్యలు తప్పవని హెచ్చరిక

నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల అక్రమాలపై తాము చేపట్టిన ఆందోళన విరమణ - మిగతా 2 లో

## జంతర్ మంతర్ ఖాళీ విద్యార్థుల ఆందోళనకు తెర

కొత్త నిరసనకు రంగం సిద్ధం?



- జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ
- నెలరోజుల పాటు ఎన్నో సమస్యలకు, ఆవేదనలకు వేదికగా మారిన జంతర్ మంతర్
- ఇప్పుడు పెట్రోల్‌లో ఇథనాల్ కలపడంపై కొత్త ఆందోళనకు సన్నాహాలు
- తదుపరి నిరసనల కేంద్రంగా మారనున్న ఇథనాల్ అంశం?

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో, నీట్-యూజీ - మిగతా 2 లో

## ఇరాన్ నౌకపై ఉక్రెయిన్ దాడి

తీవ్ర పరిణామాలుంటాయని టెహ్రాన్ హెచ్చరిక!

- దేశ భద్రతను కాపాడుకోవడానికి ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోమన్న ఇరాన్
- ఉక్రెయిన్ వైఖరిని ఐరోపా దేశాలు అడ్డుకోవాలని డిమాండ్
- రాబోయే రోజుల్లో ఉక్రెయిన్ కు తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరిక



కాస్పియన్ సముద్రంలో ప్రయాణిస్తున్న తమ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ బలగాలు జరిపిన దాడిలో ఒక నావికుడు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ దాడిపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ దేశ భద్రతను, ప్రయోజనాలను కాపాడుకోవడానికి - మిగతా 2 లో

## అమెరికా-ఇరాన్ మధ్య తగ్గిన ఉద్రిక్తతలు తెరవెనుక దౌత్య చర్చలు

- అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలికంగా ఆగిన దాడులు
- మధ్యవర్తుల ద్వారా ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న చర్చలు
- దౌత్యానికి అవకాశం ఇచ్చేందుకే దాడులు ఆపినట్టు తెలిపిన ట్రంప్
- అమెరికా దాడులు ఆపితేనే తాము సంయమనం పాటిస్తామన్న ఇరాన్



అమెరికా, ఇరాన్ మధ్య కొన్ని వారాలుగా కొనసాగుతున్న సైనిక ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడింది. ఇరు దేశాలు గత మూడు రోజులుగా పరస్పర దాడులకు దూరంగా ఉన్నాయి. ఇదే సమయంలో మధ్యవర్తుల ద్వారా వాషింగ్టన్‌తో పరోక్షంగా చర్చలు జరుపుతున్నట్లు ఇరాన్ సోమవారం ప్రకటించింది. దీంతో దౌత్య మార్గాలు - మిగతా 2 లో

## తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం



- పౌరసరఫరాల శాఖ నిర్ణయాన్ని స్వాగతించిన పవన్ కల్యాణ్
- ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం
- సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ. 52
- పచ్చి బియ్యం కేజీ రూ. 50

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఊరట కలిగిస్తూ పౌర సరఫరాల శాఖ తీసుకున్న - మిగతా 2 లో

## డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో బహిరంగ చర్చకు నేను సిద్ధం



- వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్, భూకుంభకోణాలపైనా చర్చిద్దామని లోకేశ్ సవాల్
- జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' జబ్బు ఉందని ఎద్దేవా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయమే లక్ష్యమన్న లోకేశ్
- కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేడర్‌కు పిలుపు

డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల - మిగతా 2 లో

# ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించండి

- ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్న సీఎం
- ప్రత్యామ్నాయ పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచన
- ప్రజల అంచనాలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మారాలని స్పష్టీకరణ
- విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం నిపుణుల సేవలు తీసుకోవాలని ఆదేశం
- పనితీరుపై క్షేత్రస్థాయి అభిప్రాయాలను అధికారులకు వివరించిన సీఎం




2లో

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండనుందన్న అంచనాల నేపథ్యంలో, రైతులను అప్రమత్తం చేసి వారికి పూర్తిస్థాయిలో అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటల

# తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం

మొదటిపేజీ తరువాయి - నిర్ణయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని విక్రయించనున్నట్లు ప్రకటించారు. బహిరంగ మార్కెట్లో విపరీతంగా పెరుగుతున్న ధరల నుంచి సామాన్యులను కాపాడేందుకు, ఏపీ ప్రజలకు అండగా నిలిచేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఈ నిర్ణయం అమలు కోసం పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారంటూ పవన్ కల్యాణ్ కొనియాడారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 130 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈ బియ్యాన్ని అందుబాటులో ఉంచనున్నారు.

ధరల వివరాలు:

బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం: కేజీ రూ. 52

గ్రేడ్-1 పచ్చి బియ్యం (రా రైస్): కేజీ రూ. 50

బహిరంగ మార్కెట్ ధరలపై అత్యవసరంగా సమీక్షించి, రైస్ మిల్లర్లతో మాట్లాడి ప్రజలకు అందుబాటు ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం ఆఫీస్ ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. ప్రభుత్వ తీరు సామాన్యుల ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత

మొదటిపేజీ తరువాయి - యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లారు. దాదాపు అర్ధగంట పాటు అక్కడే ఉండి వైద్యులను అడిగి సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రస్తుతం సుదర్శన్ రెడ్డికి అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని, అవసరమైతే విదేశీ నిపుణుల సలహాలు కూడా తీసుకుంటున్నామని కేసీఆర్ కు వైద్యులు వివరించారు. ఆయన అవయవాలన్నీ సరిగ్గా పనిచేస్తున్నాయని, మెదడు పనితీరు సాధారణ స్థితికి రావలసి ఉందని, దీనిపై స్పష్టత రావడానికి మరో 48 గంటల సమయం పడుతుందని తెలిపారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఎంత ఖర్చయినా సరే మెరుగైన వైద్యం అందించి పూర్తి కోలుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. వైద్యుల కృషి, దైవానుగ్రహం, ప్రజల ప్రార్థనలతో ఆయన త్వరలోనే కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఏం చేస్తారో ఏమో తెలీదు.. మా పెద్ది సుదర్శన్ రెడ్డిని మాత్రం కాపాడండి" అని వైద్యులకు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.

# సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు

మొదటిపేజీ తరువాయి - మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని, తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు ఎన్టీపీసీకి ఇది బొగ్గును సరఫరా చేస్తోందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన స్వార్థ రాజకీయాల కోసం సింగరేణిని వాడుకుని, దానికి తీవ్ర ఆర్థిక నష్టాన్ని చేకూర్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ సంస్థలో 49 శాతం వాటా, తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉందన్న ఆయన... కేసీఆర్ పాలనలో సింగరేణిని ఒక రాజకీయ వేదికగా మార్చేసి, దాని ఆదాయానికి కోలుకోలేని గండి కొట్టారని విమర్శించారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధిని పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ సింగరేణి పరిస్థితిలో పెద్దగా మార్పు ఏమీ రాలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, సింగరేణి పునరుద్ధరణకు, కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# సీఎం విజయ్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి - 14, 16 అధికరణాలకు (సమానత్వపు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు) విరుద్ధమని పేర్కొంటూ సోమవారం కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్. శక్తివేల్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసింది. "విషాదకర ఘటనలు సంభవించినప్పుడు పరిహారంగా ప్రభుత్వ ఉద్యోగాలను పంపిణీ చేయలేరు. ఇది ఇప్పటికే కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి, విధి నిర్వహణలో ఉండి మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అన్యాయం చేయడమే అవుతుంది" అని కోర్టు అభిప్రాయపడింది. ఇటువంటి నియామకాలను అనుమతిస్తే భవిష్యత్తులో అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల వంటి ఇతర ఘటనలు జరిగినప్పుడు కూడా బాధితులు ఇదే తరహా డిమాండ్లు చేసే ప్రమాదం ఉందని ధర్మాసనం హెచ్చరించింది. గత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్?లో ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ నిర్వహించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఇటీవలే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, తన కరూర్ పర్యటనలో బాధితుల కుటుంబాలకు చెందిన 31 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ అసిస్టెంట్ వంటి ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. వారిలో ఇప్పటికే 29 మంది విధుల్లో చేరారు. ఈ నియామకాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు, ప్రభుత్వ నిర్ణయం చట్టవిరుద్ధమని తేల్చింది. నేరుగా ఉద్యోగాలు కల్పించడానికి బదులుగా బాధితుల కుటుంబ సభ్యులకు నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక శిక్షణ వంటివి అందించి, వారు స్వశక్తితో ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించింది.

# ఇరాన్ నౌకపై ఉక్రెయిన్ దాడి

మొదటిపేజీ తరువాయి - తీవ్ర పరిణామాలుంటాయని టెహ్రాన్ హెచ్చరిక! ఎంతటి కఠిన చర్యలకైనా వెనకాడబోమని స్పష్టం చేసింది. ఈ చర్యకు పాల్పడిన ఉక్రెయిన్‌కు రాబోయే రోజుల్లో తగిన శాస్తి జరుగుతుందని, యుద్ధం మరింత ముదరకుండా చూడాలంటే కీవ్ వైఖరిని ఐరోపా దేశాలు వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేసింది. పశ్చిమాసియాలో ఇప్పటికే యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. తమకు రష్యా-ఉక్రెయిన్ పోరుతో ఎలాంటి సంబంధం లేదని ఇరాన్ పదేపదే చెబుతున్నప్పటికీ... రష్యా నుంచి ఇరాన్ శాటిలైట్ సమాచారాన్ని పొందుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆరోపించారు. గల్ఫ్ ప్రాంతాలు, అమెరికా మిలిటరీ స్థావరాలపై రష్యా సేకరించిన ఉపగ్రహ చిత్రాలను ఇరాన్ తన దాడుల కోసం వాడుకుంటోందని వ్యాఖ్యానించారు. అమెరికా విధించిన ఆంక్షల వల్ల చైనా తదితర దేశాల నుంచి వస్తువుల రవాణాకు ఇరాన్‌కు ఈ కాస్పియన్ సముద్ర మార్గమే దిక్కుగా మారింది. అలాంటి కీలకమైన దారిలో నౌకపై దాడి జరగడం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. ఇదిలా ఉంటే, ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు చెర్నిహివ్, ఖార్కివ్ నగరాలపై రష్యా ఆదివారం తెల్లవారుజామున క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఏకంగా 7 బాలిస్టిక్ మిస్సైళ్లు, 136 ఆత్మాహుతి డ్రోన్లతో రష్యా వైమానిక దాడికి తెగబడినట్లు ఉక్రెయిన్ ఆర్మీ వెల్లడించింది. ఈ దాడిలో ఆరుగురు అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

# అమెరికా-ఇరాన్ మధ్య తగ్గిన ఉద్రిక్తతలు తెరవెనుక దౌత్య చర్చలు



మొదటిపేజీ తరువాయి - ఇంకా తెరిచే ఉన్నాయని, ఉద్రిక్తతలు మరింత పెరగకపోవచ్చని ఆశలు చిగురిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైమానిక దాడులను నిలిపివేయడంతో ఈ ప్రతిష్టంభన వీడింది. దౌత్యానికి మరో అవకాశం ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా ఐరాస రాయబారి మైక్ వాల్ట్ తెలిపారు. చర్చలకు కొంత సమయం ఇవ్వాలని ట్రంప్ భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే, అమెరికా ఉద్దేశాలపై తమకు తీవ్ర అనుమానాలు ఉన్నాయని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా దాడులు ఆపితేనే తాము కూడా దాడులు ఆపుతామని, ఈ సందేశాన్ని ఇప్పటికే వాషింగ్టన్‌కు పంపామని ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. అమెరికా చర్యలను బట్టే తమ సంయమనం ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. గతంలో చర్చల సమయంలో అమెరికా తమను మోసం చేసిందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ ఆరోపించారు. మరోవైపు, సైనిక చర్యల కొనసాగింపుపై అమెరికాలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్టు తెలుస్తోంది. నిరంతర దాడుల వల్ల పేట్రియాట్ గగనతల రక్షణ క్షిపణుల నిల్వలు గణనీయంగా తగ్గాయని, నిర్దేశిత లక్ష్యాలను ఇప్పటికే ఛేదించడంతో ఇకపై దాడులు కొనసాగించడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని సైనికాధికారులు ట్రంప్‌కు సూచించినట్టు అమెరికా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం దాడులు ఆగినా, ఈ విరామం ఎంతకాలం కొనసాగుతుందోనన్న అనిశ్చితి ఇరు దేశాల్లో నెలకొంది.

# డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో బహిరంగ చర్చకు నేను సిద్ధం

మొదటిపేజీ తరువాయి - నేపథ్యంలో ఆ పార్టీ అధినేత జగన్‌కు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. డీఎస్సీ అంశంపై జగన్‌తో బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే చర్చకు రావాలని ఆయన అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేశ్, జగన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు నేను సిద్ధం. ఈ చర్చ కేవలం డీఎస్సీకే పరిమితం కాదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన లిక్కర్, భూ కుంభకోణాలపై కూడా చర్చిద్దాం" అని సవాల్ విసిరారు. 2 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత టీడీపీది అయితే, ఐదేళ్లలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయని నీచ చరిత్ర జగన్‌ది అని లోకేశ్ ధ్వజమెత్తారు. "వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేసి అత్యంత పారదర్శకంగా డిఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతున్నారు. మేము 150 రోజుల్లో అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తే, దాన్ని అడ్డుకోవాలని 150 కేసులు వేశారు. ఆ కేసులన్నీ కోర్టులు కొట్టివేయడమే మా చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అభివృద్ధి, సంక్షేమం అయితే.. గొడ్డలి పార్టీ విధానం విధ్వంసం, బూతులు, బాబాయ్‌ను గొడ్డలితో లేపేయడం, తల్లి, చెల్లిని ఇంటి నుంచి తరిమేయడం అని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' (సీసీడీ) అనే జబ్బు ఉందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి తీసుకొచ్చిన ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి పరిశ్రమలను తానే తెచ్చానని జగన్ చెప్పుకోవడం ఆయనకున్న జబ్బు లక్షణమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్ల బండిలా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ విజయాలను, వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాలు గెలిచేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

# ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించండి

మొదటిపేజీ తరువాయి - సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఆయన వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. "ఎల్‌నినో వల్ల ఎదురయ్యే పరిణామాలను రైతులకు స్పష్టంగా వివరించాలి. ఏ ప్రాంతంలో ఏ పంటలు వేయాలో సూచిస్తూ, వారిని ప్రత్యామ్నాయ సాగు వైపు ప్రోత్సహించాలి. దీనికోసం ఒక క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ప్రజల ఆలోచనలకు అనుగుణంగా మారాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు అందడంలో కొంత అంతరం కనిపిస్తోందని అన్నారు. ఇటీవల ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరుపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను ఆయన అధికారుల వద్ద ప్రస్తావించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దానికి తగ్గట్టుగా ఉద్యోగులు పనిచేయాలని హితవు పలికారు. రంపచోడవరం విద్యార్థిని శివాని ఆత్మహత్య ఘటనపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చదువులో టాపర్‌గా ఉన్న విద్యార్థిని చనిపోవడం బాధాకరమని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థుల మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు సైకో మెట్రిక్ టెస్టులు నిర్వహించాలన్న విద్యాశాఖ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని సూచించారు. ఇందుకోసం నిపుణుల సేవలు తీసుకోవడంతో పాటు, ఉపాధ్యాయులకు కూడా అవసరమైన శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేసులు ఎత్తివేయకుంటే: కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి - సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం ఆరోపించింది. ఢిల్లీ వెలుపల నిరసనకారులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, వివిధ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, అసోం, పశ్చిమ బెంగాల్, బీహార్ వంటి రాష్ట్రాల్లో విద్యార్థులు, నిరసనకారులను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. "బీజేపీ లేదా ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిరసనకారులపై ఎలాంటి శిక్షార్హమైన చర్యలు తీసుకోబోమని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలోనే మేము మా దేశవ్యాప్త ఆందోళనను విరమించుకున్నాం. అయితే, ప్రస్తుతం వస్తున్న నివేదికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ తక్షణమే జోక్యం చేసుకుని, అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేసేలా చూడాలని కోరారు. మంగళవారం లోగా లిఖితపూర్వక హామీ ఇస్తామన్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఒకవేళ హామీలను గౌరవించకపోతే తదుపరి కార్యాచరణ చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర మంత్రులతో జరిపిన చర్చల అనంతరం సీజేపీ తన 36 రోజుల సుదీర్ఘ ఆందోళనను శనివారం విరమించుకున్న విషయం తెలిసిందే. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసనకారులపై నమోదైన కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వ హామీల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఢిల్లీలో నమోదైన సుమారు 15 ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణపై ఉన్నతాధికారుల నుంచి అధికారిక ఆదేశాలు వచ్చాకే తదుపరి చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. మరోవైపు, బీహార్‌లోని సివాన్‌లో నిరసనకారులపై ఏకే-47 ఎక్కుపెట్టిన ఒక కానిస్టేబుల్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

# జంతర్ మంతర్ ఖాళీ.. విద్యార్థుల ఆందోళనకు తెర

మొదటిపేజీ తరువాయి - వ్యవహారంలో నెల రోజులుగా కొనసాగుతున్న ఆందోళనలకు తెరపడింది. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తన నిరసనలను విరమించుకోవడంతో ఢిల్లీలోని జంతర్ మంతర్ ప్రస్తుతం ప్రశాంతంగా ఉంది. కానీ ఈ ఆందోళనల సమయంలో, ఈ ప్రాంతం కేవలం విద్యార్థుల సమస్యలకే పరిమితం కాలేదు, దేశంలోని అనేక ఇతర ఆవేదనలకు, అసంతృప్తులకు ఓ పెద్ద వేదికగా మారింది. "చదువుకోవడానికి స్కూల్ వాళ్ళు చాలా టార్చర్ చేస్తున్నారు" అంటూ ఓ 8వ తరగతి విద్యార్థి చెప్పిన మాటల నుంచి, మహిళా రిజర్వేషన్ల కోసం నినదించిన గొంతుల వరకు.. జంతర్ మంతర్ ఒక వినూత్న నిరసనల వేదికగా మారింది. విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా వచ్చినప్పటికీ, అనేక బృందాలు తమ తమ సమస్యలను వినిపించేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నాయి. ఉద్యోగ అవకాశాలు లేవని కొందరు, వాహనాలకు నష్టం కలిగించే ఇథనాల్ బ్లెండింగ్‌ను వ్యతిరేకిస్తూ మరికొందరు తమ గళం విప్పారు. ఈ ఆందోళనల్లో కేవలం సాధారణ ప్రజలే కాదు, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు కూడా పాలుపంచుకున్నారు. కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు కేరళలోని కొచ్చి నుంచి రాగా, సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు తమ నేత అఖిలేష్ యాదవ్ నియోజకవర్గం కనౌజ్ నుంచి తరలివచ్చారు. మరోవైపు, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ విమెన్ వంటి సంస్థలు పార్లమెంటులో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశాయి. మధ్యప్రదేశ్ నుంచి ఒంటరిగా వచ్చిన దృష్టిలోపం ఉన్న పురుషోత్తం పూరి, తన ఆగిపోయిన పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ ఇక్కడికి చేరుకున్నారు. తన గోడును ప్రభుత్వం వింటుందనే ఆశతో ఆయన ఢిల్లీ వచ్చారు. ప్రస్తుతం జంతర్ మంతర్ ఖాళీ అయినా, మరో భారీ నిరసనకు రంగం సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. అదే పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపడాన్ని తప్పనిసరి చేయడం. సీజేపీ స్ఫూర్తితో 'జు20 జనతా పార్టీ' అనే కొత్త సంస్థ, వినియోగదారులకు 100 శాతం పెట్రోల్ కొనుగోలు చేసే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. జులై 31న 'గాడీ మార్చ్', ఆగస్టు 4న ట్యాక్సీ సంఘాల పార్లమెంట్ మార్చ్ వంటివి ఇందుకు సంకేతాలుగా నిలుస్తున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ తర్వాత, ఇప్పుడు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురిలే తదుపరి లక్ష్యమనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జంతర్ మంతర్‌లో నినాదాలు లేవు, జనాలు లేరు. కానీ కొన్ని వారాల పాటు, ఈ ప్రాంతం కేవలం విద్యార్థుల ఉద్యమ కేంద్రంగానే కాకుండా, దేశవ్యాప్త అసంతృప్తులకు ఒక జాతీయ నోటీసు బోర్డులా మారింది. ఒక గొంతు ప్రభుత్వాన్ని కదిలించినప్పుడు, తమ గొంతు కూడా వింటారనే నమ్మకంతో ఎందరో ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు ఇథనాల్ అంశం వారిని మళ్లీ ఇక్కడికి తీసుకువస్తుందేమో చూడాలి.

# హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా రేవంత్ సర్కార్..!

మొదటిపేజీ తరువాయి - సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

# ఉక్రెయిన్, ఒడెశా పోర్టులో వాణిజ్య నౌకపై దాడి ఇద్దరు భారతీయులు గల్లంతు.. ఇద్దరు సురక్షితం



నలుగురు భారతీయులతో వెళ్తున్న వాణిజ్య నౌకపై ఉక్రెయిన్‌లోని ఒడెశా పోర్టు వద్ద దాడి జరిగింది. ఈ దాడిలో ఇద్దరు సిబ్బంది సురక్షితంగా ఉండగా, మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు కీవ్‌లోని భారతీయ రాయబార కార్యాలయం తెలిపింది. శనివారం ఈ దాడి జరిగినట్లు వెల్లడించింది. గల్లంతైన ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని రాయబార కార్యాలయం ఆదివారం వివరించింది. ఎంవీ ఏజీఎన్ రంగార్ అనే వాణిజ్య నౌక నల్లసముద్రంలోని ఒడెశా పోర్టులో నిలిచి ఉంచిన సమయంలో ఈ దాడి జరిగినట్లు సమాచారం. ఈ పోర్టు వాణిజ్య రవాణాకు చాలా కీలకం. రష్యా-ఉక్రెయిన్ వార్ సందర్భంగా ఈ నౌకపై, ఈ పోర్టుపై గతంలో కూడా దాడి యత్నం జరిగినట్లు తెలుస్తోంది. దాడి నేపథ్యంలో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, సంబంధిత అధికారులను సంప్రదిస్తున్నామని రాయబార కార్యాలయం తెలిపింది. దాడి సమయంలో ఇద్దరు భారతీయులు నౌకలో ఉండగా, ఇద్దరు సురక్షితంగా ఉన్నారు. మిగిలిన ఇద్దరి కోసం గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, ఈ దాడి ఎవరు చేశారు.. ఎందుకు చేశారు అనే వివరాల్ని మాత్రం భారత అధికారులు వెల్లడించలేదు. ఉక్రెయిన్ వాణిజ్యానికి నల్ల సముద్రంలోని ఒడెశా పోర్టు చాలా కీలకం.ఝ్రీవం ఢ మీఖితీఎవ్ఱఅస్త్ర జీశీఎం ఈ దేశానికి అత్యంత కీలకం కాబట్టి, 2022 ఫిబ్రవరిలో రష్యా యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు అనేకాసర్లు ఈ పోర్టుపై దాడి జరిగింది. మరోవైపు నల్ల సముద్రంలో ఉద్రిక్తతలు పెరగడంపై ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ కీలక ప్రకటన చేశారు. నల్ల సముద్రంలో ప్రయాణించే నౌకలపై దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ ప్రాంతంలో పని చేసే భారతీయ నౌకాయాన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితులను అంచనా వేసుకోవాలని కేంద్రం సూచించింది.

# నిమజ్జనంలో పాల్గొన్న సర్పంచ్ దేవేందర్ నాయక్



**మహేశ్వరం, సెప్టెంబర్ 25, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** గంగారం గ్రామంలో శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనానికి గ్రామ సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు రవి, పద్మ, దేవా, గోపి యూత్ అధ్యక్షులు కృష్ణ, రమేష్, యాదయ్య, అర్జున్, సురేష్, నాగేష్, స్వామి, భరత్, మహేందర్, నాగరాజు, ఉదయ్ పాల్గొన్నారు.

# రాశి సీడ్స్ వారి స్విఫ్ట్ పత్తి రకం పై క్షేత్ర ప్రదర్శన





**పోరు తెలంగాణ, భైంసా, సెప్టెంబర్ 25 :** నిర్మల్ జిల్లాలోని కుబీర్ మండలం డోడార్నా తండా 5 గ్రామం లో రాశి సీడ్స్ ఆద్వర్యం లో స్విఫ్ట్ పత్తి రకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. సునీల్ పొలం లో నిర్వహించిన కార్యక్రమం లో పత్తి ప్రదర్శనా క్షేత్రం లో రాశి స్విఫ్ట్ పత్తి రకానికి సంబంధించి ప్రదర్శనా క్షేత్రం ఏర్పాటు చేయడం జరిగింది. వీరైతులకు ఈ పత్తి రకం సాగు విధానం, మొక్కల పెరుగుదల, తెగుళ్లు మరియు అధిక దిగుబడి సాధించే విధానాలపై ఆర్సియం ప్రమోద్ కుమార్ టీఎస్ ఎం విఠల్ వీఅవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శనా క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు రాశి స్విఫ్ట్ పత్తి రకం యొక్క ప్రత్యేకతలను ప్రత్యక్షంగా పరిశీలించి, సాగులో పాటించాల్సిన మెళకువలను తెలుసుకునే అవకాశం కలిగింది.

# MJPTBC బాలికల హాస్టల్‌లో వైద్య శిబిరం



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము) మణుగూరు:. సెప్టెంబర్ 25:-** ఈ రోజు వీజీుదీజ బాలికల హాస్టల్‌లో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. మణుగూరు వైద్యాధికారి డా. ఉమాదేవి సమక్షంలో హాస్టల్‌లోని విద్యార్థినులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పోషణ మాసం (ూశీంష్ట్రుఅ మీఖుష్ర) కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. శారీరక మరియు మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని వివరించారు. ప్రతిరోజూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పులు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కిశోర బాలికల్లో రక్తహీనత నివారణకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం అవసరమని తెలియజేశారు. జంక్ ఫుడ్, అధిక ఉప్పు, చక్కెర మరియు కొవ్వు కలిగిన ఆహారాన్ని పరిమితంగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత (Personal Hygiene) పై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం రేబీస్ (Rabies) వ్యాధిపై అవగాహన కల్పించారు. కుక్కలు, పిల్లులు, కోతులు వంటి జంతువులు కరిచినా లేదా గోకినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రం లేదా ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. వైద్యుల సూచన మేరకు రేబీస్ వ్యాక్సిన్ మరియు అవసరమైన చికిత్స తీసుకోవడం ద్వారా రేబీస్‌ను నివారించవచ్చని వివరించారు. పెంపుడు కుక్కలు మరియు ఇతర జంతువులకు కూడా సమయానికి రేబీస్ టీకాలు వేయించడం ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డి. పరంగిణి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ సత్తెమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ జానకి, హెల్త్ అసిస్టెంట్ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో పాల్గొన్న మాజీ ఉపసర్పంచ్ జె. రవి నాయక్



**మహేశ్వరం, సెప్టెంబర్ 25, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** హర్షగూడలో జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జె. రవి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హర్షగూడ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కోళ్ల పడకల్ లడ్డు వేలం పాట ఒక లక్ష 70 వేలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 25, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** కోళ్ల పడకల్ గ్రామంలో కాశీర వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డు వేలం పాటలో ఒక లక్ష 70 వేల రూపాయలకు ఎలుకటి మల్లేష్ కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్, ఉపసర్పంచ్ మల్లేష్, నాయకులు నరేష్, నాగుల నరేష్, మహేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 57వ (ఎన్.ఎస్.ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మహేశ్వరం, సెప్టెంబర్ 25, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** విద్యార్థిని విద్యార్థులను సామాజిక బాధ్యత సేవాభావం నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ మానవతా విలువలను పెంపొందిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయవలసిన పౌరులుగా మలచడమే జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) యొక్క లక్ష్యమని అలాగే డ్రగ్స్ మరియు ఇతర చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి గారు తెలిపారు ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో 57వ జాతీయ సేవా పథక (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సంగి రమేశ్ అధ్యక్షత వహించగా కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారిని డాక్టర్ జహీదా బేగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విప్రో అసిస్టెంట్ మేనేజర్ రవిచంద్ర గారు కళాశాల మహేశ్వరం ఎస్పై ప్రసాద్ గారు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుకి అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సంగి రమేశ్ మాట్లాడుతూ.. "ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంపై పూర్తి అవగాహన కలిగి ఉండటంతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సమాజం పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తూ సేవా భావాన్ని అలవేర్చుకోవాలని దీనికై విద్యార్థులు విద్యతో పాటు సమాజసేవ కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సమసమాజ నిర్మాణానికి విద్యార్థుల పునాది వంటి వారిని అదే విధంగా దేశ భవిష్యత్తును నిర్మించడానికి విద్యార్థుల కృషి దేశానికి ఎంతో అవసరమని మార్పు అనేది యువతలో మాత్రమే మొదలవుతుందని, ఎన్ఎస్ఎస్ పథకం విద్యార్థులకు సమాజంలో సేవ చేసేందుకు అవసరమైన అవగాహన కల్పిస్తుందని అన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ లో చేరాలని పిలుపునిచ్చారు.గౌరవ అతిధి గా విప్రో అసిస్టెంట్ మేనేజర్ రవిచంద్ర గారు మాట్లాడుతూ.. విద్యతోపాటు సామాజిక స్పృహను పెంపొందించుకునే విద్యార్థులే దేశానికి ఉత్తమ పౌరులు నాయకులు ఎదగగలరన్నారు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారోకి మాట్లాడుతూ పరిసరాల పరిశీలన సామాజిక సమస్యలపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత కలిగిన యువకులుగా పౌరులుగా మారాలని ఆకాంక్షించారు. కళాశాల జాతీయ సేవా సమితి ఎన్ఎస్ఎస్ అధికారిని డాక్టర్ జహీదాబేగం మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా కళాశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ఆరోగ్యం పారిశుద్ధ్యం ప్లాస్టిక్ విడుదల నిర్వహణతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అలాగే ఈ సంవత్సరమే కళాశాలలో చేరిన నూతన విద్యార్థిని విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ లో భాగస్వాములు కావాలని తద్వారా తమలోని నాయకత్వ లక్షణాలను సామాజిక స్పృహను నైతిక బాధ్యతలను, ఉత్తమ పౌరులుగా తమ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సమితి ప్రత్యేక శిబిరం(ఎన్ఎస్ఎస్ )లో పాల్గొన్న వాలంటీర్లకు సర్టిఫికెట్లను ముఖ్యఅతిథిల చేతుల మీదుగా అందించారు. అనంతరం జరిగిన సాంస్కృతి కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ నృత్య ప్రదర్శనలతో ఆద్యంతం అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి రెడ్డి, నరేందర్ రెడ్డి డాక్టర్ ఉపేందర్, డాక్టర్ గోపాల్, చెన్నోజి, శ్రీదేవి డాక్టర్ ఫర్హాత్, కుమార్, శిరీష, ప్రవళిక, సునీత స్నేహ, రమేష్, సుమతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డీఏలు, పీఆర్సీ, సీపీఎస్‌పై కీలక హామీలు

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూల స్పందన

**పోరు తెలంగాణ,మంచిర్యాల సెప్టెంబర్ 25 :** ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కీలక హామీలు ఇవ్వడం పట్ల టీజీజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర టీజీజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు, జేఏసీ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దసరాకు రెండు డీఏలు, సంక్రాంతికి మరో డీఏ విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు గడియారం శ్రీహరి వెల్లడించారు. అలాగే ఈ నెలాఖరులోగా పీఆర్సీ నివేదికను తెప్పించి, మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన సీపీఎస్ రద్దుపై కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల ఇతర సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి సానుకూల నిర్ణయాలకు కృషి చేసిన రాష్ట్ర టీజీజేఏసీ నాయకత్వాన్ని గడియారం శ్రీహరి అభినందించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర టీజీజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు, టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి ముజీబ్‌లకు మంచిర్యాల జిల్లా టీజీజేఏసీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వనజ రెడ్డి టీజీజేఏసీ సెక్రటరీ జనరల్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలకు ప్రభుత్వం హామీ ఇవ్వడంపై హర్షం వక్తపారుచారు. ఉద్యోగులు సమస్యలపై పోరాడుతున్న టీజీజేఏసీ చైర్మన్ మరియు సెక్రటరీ జనరల్ కు అభినందనలు తెలిపినారు. పొన్న మల్లయ్య మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి హామీలు ఇవ్వడం ఉద్యోగులందరికీ సంతోషకరమైన విషయమన్నారు. రాష్ట్ర టీజీజేఏసీ నాయకత్వంపై ఉద్యోగులు



ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా నాయకత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. ఈ పరిణామాన్ని ఉద్యోగులందరూ ఐక్య కృషికి లభించిన సానుకూల ఫలితంగా భావించాలని పేర్కొన్నారు. భవిష్యత్‌లో టీజీజేఏసీ తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా ఉద్యోగులందరూ సమిష్టిగా, ఐక్యంగా ముందుకు సాగి తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పొన్న మల్లయ్య వీఅధ్యక్షులు, టీఎన్జీవోస్ అటవీ శాఖ సెంట్రల్ ఫోరం మరియు కార్యదర్శి టి ఎన్ జీ ఓస్ సెంట్రల్ యూనియన్ పిలుపు నిచ్చారు.

# బాలికల సాధికారత, కిశోరుల భద్రతపై అవగాహన సదస్సు అశ్వాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం

### సమస్యలను ధైర్యంగా వ్యక్తపరచాలి: పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ రామలక్ష్మి

### కిశోర దశలో శారీరక, మానసిక మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థినులకు దిశానిర్దేశం

### గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ ఉ అడోలెసెంట్ సేఫ్టీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన





**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం (ప్రతినిధి-వల్లెపోగు రాము) అశ్వాపురం సెప్టెంబర్ 25 :**-బాలికలు తమ హక్కులను తెలుసుకుని, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసినప్పుడే సంపూర్ణ సాధికారత సాధ్యమవుతుందని అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రామలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 'గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ ఉ అడోలెసెంట్ సేఫ్టీ క్లబ్' ఆధ్వర్యంలో బాలికల సాధికారత, కిశోరుల భద్రతపై విస్తృత స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యుగితవేణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రామలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు కీలక సూచనలు చేశారు.

**కిశోర దశ మార్పులపై అవగాహన అవసరం డాక్టర్ రామలక్ష్మి**

సదస్సును ఉద్దేశించి వైద్యాధికారిణి మాట్లాడుతూ కిశోర ప్రాయంలో బాలబాలికల్లో వచ్చే మార్పులను సహజమైనవిగా గుర్తించాలని తెలిపారు. వయస్సుతో పాటు శరీరంలో వచ్చే శారీరక, మానసిక మార్పులు, హార్మోన్ల హెచ్చుతగ్గుల ప్రభావం, వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరంగా వివరించారు. బాలికలు తమకు ఎదురయ్యే ఎలాంటి ఆరోగ్య లేదా వ్యక్తిగత సమస్యలనైనా దాచుకోకుండా, భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో పంచుకోవాలని సూచించారు. ప్రతి బాలిక ఆత్మవిశ్వాసాన్ని ఆయుధంగా మలుచుకోవాలని, ఆపదలు ఎదురైనప్పుడు చట్టాలు, రక్షణ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. సమాజంలో బాలికల విద్య, భద్రత, హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గుర్తుచేశారు.?'ఆరోగ్యకరమైన బాల్యం -- సురక్షితమైన భవిష్యత్తు -- సాధికారమైన బాలిక' అనే నినాదంతో నిర్వహించిన ఈ సదస్సు విద్యార్థులలో విశేషమైన చైతన్యాన్ని, మనోధైర్యాన్ని నింపింది. విద్యార్థినులు అడిగిన పలు సందేహాలకు వైద్య బృందం నివృత్తి చేసింది. ?ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం యుగితవేణి, ఆరోగ్య సిబ్బంది పీహెచ్ఎన్ పుష్పవతి, హెచ్‌వీ శ్యామలత, ఏఎన్ఎం శైలజ, హెచ్ఏ కిరణ్‌కుమార్, ఆశా కార్యకర్త శిరీష,పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాభారతి హైస్కూల్‌లో మిన్నటిన 'వందేమాతరం' సమూహ గీతాలాపన





**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 25 :** విద్యాభారతి హైస్కూల్ లో మన జాతీయ గేయం 'వందేమాతరం' 150 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 11:00 గంటలకు వందేమాతరం సమూహ గీతాలాపన కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలు, దేశభక్తి ఉప్పొంగేలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతి విద్యా సమితి కార్యదర్శి ఎం. గాల్ రెడ్డి , సభ్యులు రాజానందం , భీమ్ రావు , మరియు సబ్ కమిటీ అధ్యక్షులు శ్రీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాలలోని 1 నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులందరూ, ఉపాధ్యాయ బృందంతో కలిసి ఏకకంఠంతో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సమూహ గానంతో పాఠశాల ప్రాంగణమంతా "వందేమాతరం" నామస్మరణతో, భారతమాత స్ఫూర్తితో మార్మోగింది. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు 1875లో ప్రముఖ రచయిత బంకిం చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం




గేయ చారిత్రక ప్రాముఖ్యతను, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అది రగిలించిన ఉద్యమ స్ఫూర్తిని విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చేసిన "వందేమాతరం! భారత్ మాతా కీ జై!" నినాదాలు విద్యార్థులకు దేశంపై ప్రేమ భక్తిని చాటాయి.

# వందే మాతరానికి 150 సంవత్సరాలు


దేశభక్తి భావనను చాటిన వందేమాతరం గీతాలాపన







**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 25(పోరు తెలంగాణ ప్రతినిధి,జీవిరత్నం):** వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పాల్వంచలో విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. బంకించంద్ర ఛటర్జీ 1875వ సంవత్సరంలో తన 'ఆనందమఠం' నవలలో వందేమాతరం గీతాన్ని రచించారు. వందేమాతరం అంటే "ఓ తల్లీ నీకు వందనం" అనే భావనతో దేశాన్ని తల్లిగా భావించి దేశభక్తి, త్యాగం, సమర్పణ భావాలను చాటేలా ఈ గీతం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. స్వాతంత్ర్య సమర కాలంలో వందేమాతరం గీతం ప్రజల్లో స్ఫూర్తిని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోటి గొంతులతో వందేమాతరం గీతాలాపన నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదయ్యేలా సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు. పాల్వంచలోని శ్రీ సరస్వతి శిశుమందిర్లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, సంస్కృతి పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# దంతెలబోర ఎస్సీ కాలనీని ఆదుకునేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

## తుఫాన్‌కు దెబ్బతిన్న కాలనీలో కొత్వాల శ్రీనివాసరావు పర్యటన





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 25(పోరు తెలంగాణ ప్రతినిధి,జీవిరత్నం) :** ప్రకృతి వైపరీత్యంతో తీవ్రంగా నష్టపోయిన దంతెలబోర ఎస్సీ కాలనీ బాధితులను ప్రభుత్వం ఆదుకునేలా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్తామని పాల్వంచ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. డితుఫాన్ కారణంగా ఇళ్లు కూలిపోయి తీవ్రంగా నష్టపోయిన పాల్వంచ మండల పరిధిలోని దంతెలబోర ఎస్సీ కాలనీలో శుక్రవారం కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా పూర్తిగా కూలిపోయిన 6 ఇళ్లు, పాక్షికంగా దెబ్బతిన్న 36 ఇళ్లను ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి నష్ట వివరాలను తెలుసుకున్నారు అనంతరం రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ శాఖ అధికారులతో నష్టంపై చర్చించి, బాధితులకు తక్షణ సహాయం అందించే చర్యలు చేపట్టాలని కోరారు. తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన బాధితులకు పరిహారం, పునరావాస సహాయం అందేలా కృషి చేస్తామని కొత్వాల పేర్కొన్నారు.

**దెబ్బతిన్న బెండతోట పరిశీలన**

తుఫాన్ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న బెండతోటను, విరిగిపోయిన చెట్లను వ్యవసాయ శాఖ అధికారి శంభోశంకర్‌తో కలిసి కొత్వాల పరిశీలించారు. పంట నష్టాన్ని అధికారులతో చర్చించి, రైతులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నగౌడ్, సర్పంచ్ కందుల వెంకటరమణ, కార్యదర్శి అరుణ, గ్రామస్తులు బర్ల లక్ష్మీదేవి, పొందు రమణ, శనగా బాయమ్మ, బర్ల వెంకటేశ్వర్లు, కందుల ప్రశాంత్, బర్ల బుచ్చమ్మ, కాటూరి రమేష్, తులసీరామ్, కారుమంచి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు అండగా ఉంటాం







## యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి

## బాధితులు అధైర్యపడొద్దు.. త్వరలోనే నష్టపరిహారం అందేలా చర్యలు ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 25(పోరు తెలంగాణ ప్రతినిధి,జీవిరత్నం):** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ బీభత్సంతో తీవ్రంగా నష్టపోయిన పాల్వంచ మండలం దంతాలబోర ఎస్సీ కాలనీని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం అధికారులతో కలిసి సందర్శించారు. గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన తుఫాన్ కారణంగా కూలిపోయిన ఇళ్లను, దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితులు తమకు జరిగిన ఆస్తి నష్టం, విద్యుత్ సరఫరా లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కూనంనేని గ్రామంలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని, అవసరమైన చోట వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాన్ కారణంగా ఇళ్లు దెబ్బతిన్న పేద కుటుంబాల వివరాలను వెంటనే సేకరించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందేలా యుద్ధప్రాతిపదికన నష్టం అంచనా నివేదికలు సిద్ధం చేయాలని రెవెన్యూ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు త్వరలోనే నష్టపరిహారం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, గ్రామానికి అవసరమైన ప్రత్యేక నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "బాధితులు అధైర్యపడవద్దు.. ఈ విపత్కర సమయంలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు మీకు అండగా ఉంటారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం" అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, తహసీల్దార్ దారా ప్రసాద్, ఎంపీడీవో, ఎలక్ట్రికల్ డీఈ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు నిమ్మల రాంబాబు, నారాయణపేట సర్పంచ్ సరస్వతి, నాయకులు కోలేటి రాంబాబు, ప్రేమచంద్, ప్రశాంత్, సాయిలి శ్రీను, సీహెచ్. శ్రీను, సాయిలి ఎంకన్న, వెల్లంకి శివరావు, సత్యనారాయణ రాజు, మేక రాంబాబు, జకరయ్య, అమీర్, మోహన్, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**పోరు తెలంగాణ న్యూస్ న్యూస్ ప్రతినిధి//మంచిర్యాల సెప్టెంబర్ 25, 2026 :** మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు తడి చెత్త, పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసులు జారీ చేసి హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియలో గ్రామ నక్షాలు, వివిధ రకాల భూముల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 22 ఎ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ 2026 హియరింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీ సర్వే, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలోని హమాలివాడ ప్రాంతంలో వానర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ సాయి గణేష్ మండలి ద్వారా ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు ధర పలికిన బేగంబజార్ 'ఆర్యన్ యూత్' వినాయకుడి లడ్డూ

## రూ. 92 వేలకు సొంతం చేసుకున్న మంద రఘునాథ్ యాదవ్ కుటుంబీకులు

బేగంబజార్: గోషామహల్, కొత్త బస్తీ, ఆర్యసమాజ్ సమీపంలోని 'ఆర్యన్ యూత్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపంలో లడ్డూ వేలంపాట ఉత్సాహంగా జరిగింది. భక్తుల కోలాహలం మధ్య జరిగిన ఈ వేలంలో మంద రఘునాథ్ యాదవ్ మరియు వారి కుటుంబ సభ్యులు అత్యధికంగా రూ. 92,000 (తొంభై రెండు వేలు) పాడి గణనాథుని మహా ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. స్వామివారి ఆశీస్సులు తమ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ లడ్డూను కైవసం చేసుకున్నట్లు రఘునాథ్ యాదవ్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యన్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు, స్థానిక యువత, బస్తీ వాసులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# అందరూ ఉండి అనాథగా అంత్యక్రియలు

## కన్నీటి బంధాలు ఉన్నా కడసారి పంపించేందుకు తోడు లేకపోయింది.



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 25 :** మూడు రోజుల క్రితం చింతలచెరువు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అల్లాదుర్గం గ్రామానికి చెందిన మాణిక్యరావు మృతి చెందారు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకునే ఆయనకు భార్య కూడా వికలాంగురాలు. అయితే దురదృష్టవశాత్తూ మాణిక్యరావు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా ఆర్థిక స్థోమత లేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎండీఆర్ ఫౌండేషన్ స్పందించి, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మృతదేహాన్ని పటాన్చెరువుకు తీసుకువచ్చి, మాణిక్యరావు కి అంత్యక్రియలను గౌరవప్రదంగా నిర్వహించారు.

# కనబడుటలేదు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జీలకుంట గ్రామానికి చెందిన కొలుపుల ఐలమ్మ వయసు 73 భర్త పేరు కొమురయ్య కనబడకుండా పోయిన తేదీ సమయం 20-09-2026 న మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల మధ్య కోల ముఖం, ధరించిన దుస్తులు స్కై బ్లూ నీలం రంగు చీర , బ్రౌన్ ,పసుపు రంగు జాకెట్. కేసు యొక్క వివరాలు తేదీ 25.09.2026 న మధ్యాహ్నం 2 గంటలకు ఫిర్యాదుదారుడు కుమారుడు అయిన కొలుపుల సంపత్ వృత్తి: వ్యవసాయం, సెల్ నెం: 9573899830) . తప్పిపోయిన మహిళ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు జీలకుంట గ్రామం చుట్టుపక్కల ప్రాంతాలు , బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. ఫిర్యాదుదారుడు కుమారుడు అయిన కొలుపుల సంపత్ ఫిర్యాదు మేరకు పొత్కపల్లి ఎస్సై సనత్ రెడ్డి గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపినారు సమాచారం తెలిస్తే సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: పై ఫొటోలోని మహిళ ఆచూకీ తెలిసినవారు లేదా ఎలాంటి సమాచారం ఉన్నవారు వెంటనే క్రింది పోలీసు అధికారులను సంప్రదించవలసిందిగా కోరడమైనది: వీసబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పోత్కపల్లి పి.ఎస్: 8712656514/9390103266

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 25,500 ఆర్థిక సహాయం అందజేత

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 25 శుక్రవారం ఓదెల మండలం హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన కీర్తిశేషులు గాధం రాజయ్య కి మంజూరైన 25,500 విలువైన చెక్కును ఆయన కుమారుడు గాధం శ్రీధర్ కి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందడం ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.

# సంస్మరణ సభ మెరుగు భీష్మ చారి ఆధ్వర్యంలో







**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** అదిలాబాద్ పట్టణ టీచర్స్ కాలనీ నివాసి నేత్రదాత కృష్ణ కళాదేవి శ్రీవాత్సవ్ సంస్మరణ సభను వారి కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు దీనికి ముఖ్య అతిథిగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ పాల్గొని వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యుల కు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతంమల్లేశం, భాగ్యలక్ష్మి, మెరుగు సారంగం కవిత, దేవకి, కె. సమ్మయ్య, జి. ప్రవీణ్ పాల్గొన్నారు.అలాగే ఆదిలాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో వాయిస్ ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధ్యక్షతన సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ శరీర దానాలపై విద్యార్థులకు జాతీయ అధ్యక్షులు టి శ్రవణ్ కుమార్ జాతీయ కార్యదర్శి డాక్టర్ నేరుకు భీష్మాచారి అవగాహన కల్పించి అపోహలు తొలగించడం జరిగింది ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ ,శరీర దానాలపై అవగాహన కల్పించిన శ్రవణ్ కుమార్ భీష్మాచారి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు పాల్గొన్నారు

# నిమర్జనం ఘాట్ ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 25: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** నిమర్జనోత్సవాల సందర్భంగా శుక్రవారం అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ సబ్ కలెక్టర్‌తో కలిసి స్థానిక విగ్రహాల నిమర్జనం ఘాట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ తనిఖీలో భక్తుల రక్షణ, పరిశుభ్రత, విద్యుత్ దీపాలు, బారికేడ్ల ఏర్పాటు, ట్రాఫిక్ నివారణ చర్యలను అధికారులు సమీక్షించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు నిమర్జనం పాయింట్ వద్ద ఈతగాళ్లు, బోట్లు, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. నిమర్జన ఘాట్ల వద్ద, ప్రధాన మార్గాల్లో అంతరాయం లేని హై-మాస్ట్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మునిసిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని, భక్తులకు తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలని ఆదేశించారు. రద్దీ నివారణకు బారికేడింగ్, వాహనాల పార్కింగ్ స్థలాలను స్పష్టంగా కేటాయించాలని పోలీసు, రెవెన్యూ శాఖలను ఆదేశించారు. వీరెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్, ఆరోగ్య శాఖల సమన్వయంతో నిమర్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా ముగిసేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు అన్ని ఏర్పాట్లను శరవేగంగా పూర్తి చేస్తున్నామని, నిమర్జనం ముగిసే వరకు ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటాయని సబ్ కలెక్టర్ తెలిపారు.

# గణేష్ నిమజ్జనానికి 400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

ఎస్పీ నితికా పంత్ బ్రీఫింగ్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 25: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ పట్టణాల్లో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆధ్వర్యంలో సుమారు 400 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన బందోబస్తు విధులు నిర్వహించనున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించి, జాగ్రత్తలు, భద్రతా చర్యలు, ప్రజలతో సమన్వయంపై సూచనలు ఇచ్చారు. శోభాయాత్ర ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, మసీదులు, నిమజ్జన ప్రదేశాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. భద్రతా విధుల్లో ఏఎస్పీ-1, డీఎస్పీలు-2, సీఐలు-12, ఎస్సైలు-28 మందితో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు. శోభాయాత్రను 6 సెక్టార్లుగా, 11 క్లస్టర్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. అవసరమైన ప్రాంతాల్లో లిఫ్టింగ్ అండ్ పుషింగ్ పార్టీలను అందుబాటులో ఉంచారు. మార్గాల్లో నిరంతర పర్యవేక్షణతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. సీసీటీవీ కెమెరాలు, పర్యవేక్షణ బృందాల ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## జిల్లా ఖజానా అధికారిగా హమీద్దా

# ఖాన్ ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరణ

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 25: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఖజానా శాఖ అధికారిగా హమీద్దా ఖాన్ ఇన్‌చార్జిగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ ఖజానా కార్యాలయంలో సహాయ ఖజానా అధికారిగా పనిచేస్తున్న హమీద్దా ఖాన్‌ను డిప్యూటేషన్‌పై జిల్లా ఖజానా అధికారిగా



రాష్ట్ర ట్రెజరీ శాఖ సంచాలకులు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శుక్రవారం ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ కె.హరిత నేతృత్వంలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ బిల్లుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హమీద్దా ఖాన్ తెలియజేశారు. వీఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో భాగంగా వారోత్సవాలు



**పోరు తెలంగాణ న్యూస్// పెద్దపల్లి :** అంతర్జాతీయ వయోవృద్ధుల ధినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వయోవృద్ధుల సంక్షేమం , సంరక్షణ, వారి హక్కులకు సంబంధించిన పోస్టర్లు,ఎల్డర్ గౌడ్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టరేట్ చాంబర్ లో ఆవిష్కరించారు.

# గుండి రోడ్డు గుంతలమయం

పట్టించుకోని అధికారులు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 25: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బైపాస్ గుండి రోడ్డు ఏళ్లుగా గుంతలమయంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. డీబీఎల్ కంపెనీ బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసినా, పక్కనే ఉన్న 600 మీటర్ల రోడ్డును మాత్రం పూర్తి చేయకుండా వదిలేసింది. దీనిపై గతంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా, డీబీఎల్ కంపెనీ ప్రతినిధులు రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ ఇప్పటివరకు పనులు జరగలేదు. ఈ రోడ్డు గుండా జిల్లా కేంద్రానికి ప్రజాప్రతినిధులు, అధికారులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నా పరిస్థితిని పట్టించుకోవడం లేదు. గుంతల కారణంగా వాహనదారులు పడిపోయి గాయాలపాలై ఆస్పత్రి పాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న ఈ రోడ్డునే పూర్తి చేయని అధికారులు, గ్రామాల్లోని రోడ్లను ఎలా పూర్తి చేస్తారని డివైఎఫ్ఐ ప్రశ్నించింది. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, సర్పంచ్ స్పందించి గుంతలతో నిండిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని, లేనిపక్షంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడిసెల కార్తీక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కోశాధికారి దుర్గం నిఖిల్, స్థానికులు పవన్, శ్రీకాంత్, కళ్యాణ్, శశికాంత్, సాగర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆసిఫాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి శ్యామ్ నాయక్



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 25: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** హైదరాబాద్ ఎస్ఆర్ నగర్‌లో ఫ్రెండ్స్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరయ్యారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప సేవా కార్యక్రమమని శ్యామ్ నాయక్ తెలిపారు. భక్తి, సేవాభావంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఫ్రెండ్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. అన్నదానం ద్వారా సమాజంలో సేవా స్ఫూర్తి, మానవతా విలువలు మరింత పెంపొందుతాయని తెలిపారు.

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**పోరు తెలంగాణ న్యూస్ //మంచిర్యాలసెప్టెంబర్ 25, 2026 :** ప్రజలకు నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 పథకం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకంలో భాగంగా నస్పూర్‌లోని ఆర్కే-6 వద్ద నిర్మిస్తున్న 1 వేయి కిలోలీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్, హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మిస్తున్న 1 వేయి 500 కిలోలీటర్ల సామర్థ్యం గల ఈ.ఎల్.ఎస్.ఆర్. నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనులను నిర్దేశిత ప్రమాణాలు, నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పనులలో జాప్యం లేకుండా అదనపు కార్మికులను సమీకరించి, శ్రామిక బలాన్ని పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు



సూచించారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన త్రాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులు, ఎల్.పి.జి. డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు ఎల్.పి.జి. గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం



కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం వినియోగదారుల ఈ-కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశం



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 25: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 2026-27 వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలు కోసం కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ పవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి వ్యవసాయ విస్తరణ అధికారులు, సహకార శాఖ, ఐకేపీ సిబ్బంది, కొనుగోలు



కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వానాకాలం సీజన్‌లో 23,900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, అక్టోబర్ 1న జిల్లాలో అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలను ఎత్తైన చదును ప్రదేశాల్లో, రహదారికి దగ్గరగా, వాహనాలు వెళ్లేలా గుర్తించి, మౌలిక వసతులు, తాగునీరు, నీడ, వెలుతురు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సరిపడా గోనె సంచులు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు, డ్రయర్లు, ప్రతి కేంద్రంలో 2 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, సరిపడా హమాలీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. వీ17 శాతం లోపు తేమ, తాలు దుమ్ము లేకుండా రైతులు ధాన్యాన్ని తీసుకురావాలని అవగాహన కల్పించాలని, క్రమపద్ధతిలో కొనుగోలు చేపట్టాలని ఆదేశించారు. తూకం వేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించాలని, నిల్వకు అవసరమైన గోదాములు సిద్ధం చేయాలని ఆదేశించారు. మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ తదితర వివరాలు రైతులకు తెలిసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా పౌర సరఫరాల అధికారి వాజీద్, జిల్లా సహకార అధికారి, ఐకేపీ ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

# సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అద్భుత అవకాశం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

కోర్టుల చుట్టూ తిరిగే పనిలేకుండా

మధ్యవర్తిత్వంతో తక్షణ న్యాయం..

జిల్లా న్యాయ సేవాధికార

సంస్థ ఆధ్వర్యంలో ఉచిత సేవలు

**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి// పెద్దపల్లి** : సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అద్భుత అవకాశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుంచాల సునీత పేర్కొన్నారు. గురువారం జిల్లా కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సివిల్ లేదా క్రిమినల్ కేసులైనప్పటికీ, ఇరువర్గాలు రాజీ మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవడానికి మధ్యవర్తిత్వం ఒక ఉత్తమ ప్రత్యామ్నాయ మార్గమన్నారు. పూర్వం మన పల్లెల్లో పెద్దల సమక్షంలో కూర్చుని సమస్యలను ఎలా అయితే సర్దుబాటు చేసుకునేవారో, అదే పద్ధతిలో మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను అక్కడికక్కడే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కోర్టుకు వచ్చే ఇద్దరు వ్యక్తుల మనస్తత్వాన్ని, వారి సమస్యను లోతుగా అర్థం చేసుకుని, ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో రాజీ కుదిర్చి కేసులు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యాక్సిడెంట్ కేసులకు సంబంధించి ఇన్సూరెన్స్ లేని చోట, యజమానులతో మాట్లాడి త్వరితగతిన సెటిల్మెంట్ చేసి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్యవర్తిత్వ ప్రక్రియ ద్వారా కేసులను పరిష్కరించుకోవడానికి ఎవరికీ ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఈ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. శిక్షణ పొందిన 20 మంది ప్రత్యేక అడ్వకేట్లు మధ్యవర్తులుగా అందుబాటులో ఉన్నారని వెల్లడించారు. కోర్టుల చుట్టూ తిరిగే



పనిలేకుండా మధ్యవర్తిత్వంతో తక్షణ న్యాయం పొందవచ్చని, ప్రజలందరూ సంవత్సరాల తరబడి కాలం, డబ్బు వృథా చేసుకోకుండా, న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందుబాటులో ఉన్న ఈ మధ్యవర్తిత్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వంగర భవాని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహీర్కర్, కోర్టు సూపరింటెండెంట్ శేఖర్ తదితరులున్నారు.

# గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలి

డీడీ జాదవ్ అంబాజీ....

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 25: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకితభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీశుక్రవారం తిర్యాని మండలం గిన్నెదరి స్కూల్ కాంప్లెక్స్‌లో రొంపల్లి, దంతన్‌పల్లి, గిన్నెదరి పాఠశాలల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాఠశాలల పనితీరును సమీక్షించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు బలమైన పునాది ఏర్పడేలా ఎఫ్ఎల్ఎన్ విద్యా విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని, చదవడం, రాయడం, గణిత నైపుణ్యాల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థుల




హాజరు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, బోధనా ప్రణాళికలు, విద్యార్థుల అభ్యసన ఫలితాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాంలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు తదితర సామగ్రి విద్యార్థులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రాథమిక విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని, ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పనిచేయాలని డీడీ పేర్కొన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం**

ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గిన్నెదరి ఆశ్రమ పాఠశాల బాలికల ప్రధానోపాధ్యాయుడు నైతం కృష్ణరావును తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం (టి ఎస్ టి డబ్ల్యూ టి యు) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ గోడం చందన్, ఏసీఎంఓ పూర్కా ఉద్ధవ్, ఏటీడీఓ చిరంజీవి, జిల్లా క్రీడల అధికారి మాడావి శేఖు, జీసీడీఓ కొట్నాక్ శకుంతల, ప్రధానోపాధ్యాయులు నైతం కృష్ణరావు, మాడావి గోపాల్, కొట్నాక్ యాదవరావు, ఎస్సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో గందరగోళం

# అర్హుల ఓట్లు గల్లంతూ అయ్యే పరిస్థితి...?

సర్ ప్రక్రియపై బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు భాగవతపు సతీష్ ఆందోళన

**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ -పినపాక నియోజకవర్గం (ప్రతినిధి- వల్లెపోగు రాము) అశ్వాపురం సెప్టెంబర్ 25:-** అశ్వాపురం: అర్హులైన ప్రతి పౌరుడికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు ఎలాంటి తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియపై అశ్వాపురం మండలంలో ఆందోళన వ్యక్తమవుతోంది. SIR ప్రక్రియలో భాగంగా రూపొందుతున్న ఓటరు జాబితాలో పలువురు అర్హులైన ఓటర్ల పేర్లు కనిపించడం లేదని, మరికొన్ని చోట్ల జాబితాలో తప్పులు ఉన్నాయని బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు భాగవతపు సతీష్ ఆరోపించారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోతే ప్రజల ఓటు హక్కుకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. “అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండాలి. ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు. SIR పేరుతో అర్హులైన వారి ఓట్లు గల్లంతయ్యే పరిస్థితి ఏర్పడకుండా అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలి” అని సతీష్ అన్నారు. “ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఎన్నికల సమయంలో ఓటు వేసే అవకాశం ఉండదు. అందుకే ప్రతి కుటుంబం తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో స్వయంగా పరిశీలించుకోవాలి. తప్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి” అని సూచించారు. ఎన్నికల సంఘం కూడా ఓటర్లు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవడానికి అధికారిక సేవలను అందుబాటులో ఉంచింది. పేరు కనిపించకపోతే లేదా వివరాల్లో తప్పులు ఉంటే సంబంధిత ప్రక్రియ ద్వారా సవరణలు, అభ్యంతరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంది.“ఒక్క అర్హుడి ఓటు కూడా గల్లంతు కాకుండా చూడాలి.. ఒక్క అనర్హుడి పేరు కూడా జాబితాలో ఉండకూడదు. అదే




నిజమైన పారదర్శకమైన ఓటరు జాబితా” అని సతీష్ పేర్కొన్నారు.

## నకిలీ రూ.20 నాణేలు కలకలం మీ దగ్గర ఉన్నది అసలైనదా..? నకిలీదా? ఇలా గుర్తు పట్టేయండి



ప్రస్తుతం మార్కెట్లో నకిలీ నాణెంలు కూడా చలామణి అవుతున్నాయి. దీంతో మీ జేబులో ఉన్నది అసలైన నాణెమా.. లేదా నకిలీదా అనేది ఒకసారి చెక్ చేసుకోవాల్సిందే. ఇప్పటివరకు నకిలీ కరెన్సీ నోట్ల గురించి మాత్రమే విన్న జనం.. ఇప్పుడు నకిలీ నాణెల గురించి విని ఆశ్చర్యపోతున్నారు. నకిలీ కరెన్సీ నోట్లు చలామణి కావడం, వాటిని పోలీసులు స్వాధీనం చేసుకోవడం లాంటి వార్తలు మనం చూస్తూ ఉంటాం. అయితే ఇప్పుడు నకిలీ నాణేలు కూడా మార్కెట్లో చలామణి అవుతున్నాయి. నకిలీ కరెన్సీ నోట్లను తయారు చేయడం సులువు. కానీ నకిలీ నాణేలను కూడా ఇప్పుడు తయారుచేసి మార్కెట్లోకి వదులుతున్నారు అక్రమార్కులు. తాజాగా నకిలీ రూ.20 నాణేలు వెలుగులోకి వచ్చాయి. ఇత్తడితో ఇనుము, జింక్ పూత పూసి ఉండి అసలైన నాణేలతో పోలి ఉన్న నకిలీ కాయిన్స్‌ను మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు అక్రమార్కులు. తాజాగా ఇలాంటి ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ క్రమంలో నకిలీ రూ.20 నాణెంలను గుర్తించడం ఎలా..? మీ దగ్గర ఉన్నది అసలైనదా..? లేదా నకిలీదా అనేది ఎలా గుర్తించాలి? అనేది ఇప్పుడు చూద్దాం.

నకిలీ నాణెలను ఎలా తయారుచేస్తారు..?

ఇనుము, జింక్ పలకను కోసి నాణెం అడుగు భాగాన్ని తయారుచేస్తారు. ఆ తర్వాత కోసిన తర్వాత నాణెం లోపల ఒక చిన్న భాగాన్ని తయారుచేసి ఇత్తడి పూత పూస్తారు. ప్రత్యేక అచ్చులు, అత్యాధునిక యంత్రాల సాయంతో నాణెంపై అధికారిక డిజైన్, గుర్తులను ముద్రిస్తారు. దీంతో నకిలీ నాణెలను సలువుగా గుర్తు పట్టవచ్చు.

నకిలీ నాణెంను గుర్తించడం ఎలా..?

రూ.20 నాణెం పూర్తిగా గుండ్రంగా ఉండదు. దీంతో ఎవరైనా సులువగా గుర్తించగలరు. ఇక అంచుల్లో ఎలాంటి అడ్డ లేదా నిలువు రంగు పళ్లు ఉండవు. అంచు పూర్తిగా నినుపుగా, చదునుగా ఉంటుంది. అసలైన రూ.20 నాణెం బరువు 8.54 గ్రాములు ఉంటుంది. భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం దీనిని నిర్ణయించారు. ఇక రూ.20 నాణెం వెనువపైపు ధాన్యపు గింజలను చిత్రీకరించే ప్రత్యేక డిజైన్ ఉంటుంది. రూ.20 నాణెంను రింగ్, కోర్ అనే రెండు భాగాలతో తయారుచేస్తారు. బయటి రింగ్ నికెల్ సిల్వర్‌తో తయారుచేస్తారు. ఇందులో 65 శాతం రాగి, 15 శాతం జింక్, 20 శాతం నికెల్ ఉంటాయి. ఇక కోర్ భాగాన్ని నికెల్ బ్రాస్‌తో తయారుచేస్తారు. ఇందులో 75 శాతం రాగి, 20 శాతదం జింక్, 5 శాతం నికెల్ ఉంటాయి. కాగా ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్‌లో పోలీసులు తాజాగా నకిలీ రూ.20 నాణేలను తయారు చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకున్నారు. వారి నుంచి నాణేల తయారీకి వాడే సామాగ్రి, ఒక ప్రత్యేకమైన అచ్చును కూడా స్వాధీనం చేసుకున్నారు. దీంతో నకిలీ నాణెల తయారీ గుట్టు బయటపడింది. ఇప్పటివరకు నకిలీ కరెన్సీ నోట్ల గురించి అందరూ వినగా.. ఇప్పుడు నకిలీ నాణేలు కూడా తయారుకావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

## సిగరెట్లు తాగేవారికి బ్యాడ్ న్యూస్ మరోసారి భారీగా పెరిగిన ధరలు ఇప్పుడు ఒకేసారి ఎంతంటే..?



సిగరెట్ల ధరలు మరోసారి పెంచుతూ ఐటీసీ నిర్ణయం తీసుకుంది. గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం, కనెక్ట్ ధరలను పెంచింది. ఫిబ్రవరిలో ధరలు పెరగ్గా.. ఇప్పుడు మరో 7 శాతం మేర పెంచాయి. దీంతో ధూమపానం చేసేవారిపై అదనపు భారం పడుతోంది. కొంతమంది సిగరెట్లు తాగేందుకు వెనకడుగు వేస్తున్నారు. సిగరెట్లు తాగేవారికి బ్యాడ్‌న్యూస్. సిగరెట్ల ధరలు మరోసారి భారీగా పెరిగాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ధరలు పెరగ్గా.. ఇప్పుడు మరోసారి పెరగడంతో ధూమపానం చేసేవారు ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తోంది. తాజాగా ఐటీసీ తన బ్రాండ్ సిగరెట్ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గోల్డ్ ఫ్లేక్ ప్రీమియంతో పాటు పలు బ్రాండ్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఐటీసీ సిగరెట్ ధరలను పెంచడం ఇది రెండోసారి అని చెప్పవచ్చు. పెరిగిన జీఎస్టీ ధరలు, అదనపు సుంకాలతో కంపెనీపై తీవ్ర భారం పడుతోంది. ఈ భారాన్ని తగ్గించుకునేందుకు వివియోగదారులకు దీనిని బదిలీ చేస్తోంది. పెరిగిన ఖర్చులు, జీఎస్టీ, అదనపు సుంకాలతో ధరలను పెంచుతున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

ధరలు ఎంత పెరిగాయంటే..?

మొన్నటివరకు 10 సిగరెట్ల గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం ప్యాకెట్ ధర రూ.125గా ఉండగా.. ఇప్పుడు రూ.135 పెంచుతూ ఐటీసీ నిర్ణయం తీసుకుంది. అంటే ఒకేసారి 8 శాతం మేర ధరలు పెంచారు. జూన్‌లో ఈ సిగరెట్ ప్యాక్ ధరను రూ.115 నుంచి రూ.125కు పెంచారు. అంటే అప్పట్లో 8.7 శాతం మేర పెంచగా.. ఇప్పుడు మరో 8 శాతం పెంచారు ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం 17.4 శాతం మేర ధరలు పెరిగాయి. ఈ ఏడాది మొదట్లో రూ.115గా ఉండగా.. తాజా పెంపుతో రూ.135కి చేరుకుంది. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి సిగరెట్లపై కేంద్ర ప్రభుత్వం 40 శాతం జీఎస్టీ విధిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు అదనపు ఎక్సైజ్ సుంకం కూడా విధించింది. సిగరెట్ పొడవు, ఫిల్టర్‌ను బట్టి ఎక్సైజ్ సుంకం విధిస్తారు.

పెరిగిన గోల్డ్ ఫ్లేక్ సూపర్ స్టార్ ప్యాక్

ఇక గోల్డ్ ఫ్లేక్ ప్రీమియంతో పాటు ఇతర బ్రాండ్ ధరలను కూడా ఐటీసీ పెంచింది. 20 క్లాసిక్ కనెక్ట్ సిగరెట్ల ప్యాక్ ధరను రూ.390 నుంచి రూ.428కి పెంచింది. అంటే 9.74 శాతం మేర పెంచినట్లయింది. ఇక 10 సిగరెట్ల గోల్డ్ ఫ్లేక్ సూపర్ స్టార్ ప్యాక్ ధరను రూ.79 నుంచి రూ.89కి పెంచింది. అంటే 12.66 శాతం పెంచింది. ఫిబ్రవరిలో క్లాసిక్ నెక్ట్ సిగరెట్ ధరను రూ.300 నుంచి రూ.360కి పెంచగా.. ఇప్పుడు రూ.390కి పెంచారు. ఇక ఫిబ్రవరిలో గోల్డ్ ఫ్లేక్ సూపర్ స్టార్ ధర రూ.59గా ఉండగా.. ఇప్పుడు రూ.70కి పెరిగింది. పొగాకు ఉత్పత్తులపై కేంద్రం జీఎస్టీ పెంచడం, అదనపు ఎక్సైజ్ సుంకాలు విధించడంతో కంపెనీలు ధరలను పెంచుతున్నాయి. అయితే సిగరెట్ తాగేవారిపై ఎక్కువ భారం పడుతోంది. పెరిగిన ధరలతో సిగరెట్ తాగాలంటేనే వెనకడుగు వేస్తున్నారు.

## SBI కస్టమర్లకు శుభవార్త ఇప్పుడు యోనో యాప్ ద్వారా క్రెడిట్ కార్డులు కేవలం 10 నిమిషాల్లోనే




క్రెడిట్ కార్డ్‌ను మూసివేసిన తర్వాత కస్టమర్లు డిపాజిట్‌ను ఎలా యాక్సెస్ చేయవచ్చు లేదా విడుదల చేయవచ్చు అనే దానితో సహా, ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను నియంత్రించే నిబంధనలను కూడా ఈ ప్రకటన వెల్లడించలేదు. దరఖాస్తు చేయాలనుకునే వారికి, డిజిటల్.. పండుగ సీజన్‌కు ముందు ఎస్‌బిఐ కార్డ్ బుధవారం నాడు ఫిక్స్‌డ్ డిపాజిట్‌తో కూడిన ఒక కొత్త సెక్యూర్డ్ క్రెడిట్ కార్డును ప్రారంభించింది. దీని ద్వారా వినియోగదారులు భౌతిక పత్రాలు సమర్పించకుండానే ఎస్‌బిఐ యోనో ప్లాట్‌ఫామ్ ద్వారా డిజిటల్‌గా దరఖాస్తు చేసుకోవచ్చు. పత్రికా ప్రకటన ప్రకారం, అడ్వాంటేజ్ ఎస్‌బిఐ కార్డ్‌ను పూర్తిగా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ద్వారా పొందవచ్చు. దీనికి సుమారు 10 నిమిషాల సమయం పడుతుంది. సెక్యూర్డ్ క్రెడిట్ కార్డ్ అనేది ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై జారీ చేయబడుతుంది. ఇది రుణ సౌకర్యానికి భద్రతగా పనిచేస్తుంది. ఎస్‌బిఐలో ఎఫ్‌డి నిర్వహిస్తున్న కస్టమర్లకు ఎస్‌బిఐ కార్డ్ ఈ తాజా సేవ అందుబాటులో ఉంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ హామీతో రుణ సౌకర్యాలు కోరుకునే కస్టమర్ల కోసం ఈ కార్డును రూపొందించారు. తమ క్రెడిట్ లైన్‌ను ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు అనుసంధానించడం ద్వారా తమ క్రెడిట్ హిస్టరీని నిర్మించుకోవడానికి లేదా మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులకు కూడా ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్‌బిఐ కార్డ్ తెలిపింది. ఈ కాలపరిమితికి వర్తించే షరతులపై అది మరిన్ని వివరాలను అందించలేదు లేదా వినియోగదారులు లావాదేవీల కోసం కార్డును ఎప్పుడు ఉపయోగించడం ప్రారంభించగలరో పేర్కొనలేదు. ఈ ప్రారంభోత్సవంలో హైలైట్ చేసిన కీలక ఫీచర్, యోనో ప్లాట్‌ఫామ్ ద్వారా జరిగే పూర్తిస్థాయి డిజిటల్ దరఖాస్తు ప్రక్రియ. పండుగ క్యాష్‌బ్యాక్, ఫీజు మినహాయింపులు లేదా ఇతర సీజనల్ ఆఫర్‌ల వంటి అదనపు ప్రారంభ ప్రయోజనాలను ఎస్‌బిఐ కార్డ్ ప్రకటించలేదు.

వేరియంట్లు:

సెక్యూర్డ్ కార్డ్ ఆఫరింగ్ కింద, కస్టమర్లు ఎస్‌బిఐ కార్డ్ ఎలైట్, ఎస్‌బిఐ కార్డ్ ప్రైమ్, సింప్లీక్లిక్ ఎస్‌బిఐ కార్డ్, సింప్లీసేవ్ ఎస్‌బిఐ కార్డ్ అనే నాలుగు ఆప్షన్‌ల నుండి ఎంచుకోవచ్చు.

# రైలు ఆలస్యమైందా..? రైల్వే స్టేషన్‌లో రూ.100కే లగ్జరీ రూమ్స్ ఆన్‌లైన్‌లో సింపుల్‌గా బుక్ చేస్కోండిలా









మీరు ప్రయాణం చేయాల్సిన రైలు ఆలస్యమైంది.. రైల్వే ఫ్లాట్‌ఫామ్‌పై గంటల తరబడి వెయిట్ చేస్తున్నారా.. అయితే మీకు నో టెన్షన్. రైల్వే స్టేషన్‌లోనే రూమ్ బుక్ చేసుకోవచ్చు. మీ దగ్గర టికెట్ ఉంటే సరిపోతుంది. ఆన్ లైన్ ద్వారానే సులువుగా బుక్ చేసుకోవచ్చు.

దేశంలో రోజూ లక్షలాది మంది రైలు ప్రయాణం చేస్తుంటారు. తక్కువ ఖర్చుతో ట్రైన్లలో సౌకర్యవంతమైన ప్రయాణం చేయవచ్చు. అందుకే దూర ప్రాంతాలకు వెళ్లేవారు రైలు ప్రయాణాన్ని ఇష్టపడతారు. ముందుగానే టికెట్ బుక్ చేసుకుని టెన్షన్ లేని ప్రయాణం చేస్తుంటారు. అయితే రైళ్లు షెడ్యూల్ చేసిన సమయానికి రాకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటారు.

**1 / 6**

కొన్నిసార్లు గంటలపాటు రైలు ఆలస్యమవుతోంది. ఇలాంటి సమయంలో ఫ్లాట్‌ఫామ్స్‌పై ప్రయాణికులు పడిగాపులు కాస్తూ ఉంటారు. కొంతమంది రెస్ట్ తీసుకునేందుకు బయట హోటళ్ల కోసం వెతుకుతూ ఉంటారు. కానీ రైల్వేశాఖ అందించే సౌకర్యాల గురించి చాలామందికి అవగాహన ఉండదు. రైల్వే స్టేషన్లలోనే అత్యంత తక్కువ ఖర్చుతో రూమ్ పొందవచ్చు. ఆన్‌లైన్‌లోనూ బుకింగ్ చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది.

**2 / 6**

ట్రైన్ ఆలస్యమైనప్పుడు లేదా ఇతర కారణాల వల్ల రైల్వే స్టేషన్‌లో ఎక్కువసేపు ఉండాల్సి వచ్చినప్పుడు అక్కడే రూమ్స్ పొందవచ్చు. ప్రధాన రైల్వే స్టేషన్లలో రిటైరింగ్ రూమ్స్ అందుబాటులో ఉంటాయి. వీటిల్లో లగ్జరీ సౌకర్యాలు కల్పిస్తారు. వీటి ధర కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఏసీ, నాన్ ఏసీ, సింగిల్, డబుల్, బెడ్, మంచాలు, సూట్ రూమ్‌లు ఉంటాయి.

**3 / 6**

మీకు నచ్చిన కేటగిరీ రూమ్‌ను ఆన్ లైన్ ద్వారా సింపుల్‌గా బుక్ చేసుకోవచ్చు. రైల్వే స్టేషన్, డిమాండ్‌ను బట్టి ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయి. రూ.100 నుంచి రూ.3 వేల వరకు ధర ఉంటుంది. ఈ రూమ్స్‌ను బుక్ చేసుకోవాలంటే ఖచ్చితంగా జర్నీ టికెట్ ఉండాలి. ఐఆర్‌సీటీసీ అధికారిక వెబ్ సైట్‌లోకి వెళ్లి సులభంగా బుక్ చేసుకునే అవకాశం ఉంది.

**4 / 6**

ఐఆర్‌సీటీసీ పోర్టల్‌లో మై బుకింగ్స్‌లోకి వెళ్తే కింద రిటైరింగ్ రూమ్స్ ఆప్షన్ కనిపిస్తుంది. ఆ ఆప్షన్ సెలక్ట్ చేసుకుని మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐడీతో లాగిన్ అవ్వాలి. అనంతరం పీఎన్‌ఆర్ నెంబర్ ఎంటర్ చేయాలి. అనంతరం స్టేషన్ పేరు ఎంచుకోవాలి. ఆ స్టేషన్‌లో ఖాళీగా ఉన్న రూమ్స్ వివరాలు కనిపిస్తాయి. రూమ్స్, డార్మటరీలు అనే ఆప్షన్లలో ఒకటి ఎంచుకోవాలి.

**5 / 6**

ఏసీ, నాన్ ఏసీ, బెడ్ టైప్, చెక్ ఇన్, చెక్ అవుట్, జర్నీ టైమ్ లాంటి వివరాలు నమోదు చేశాయి. అనంతరం ఖాళీగా ఉన్న రూమ్స్ కనిపిస్తాయి. ఏదైనా ధృవీకరణ పత్రం, దాని నెంబర్ నమోదు చేయాలి. ఆన్ లైన్ ద్వారా రూమ్ ఛార్జీలు చెల్లించవచ్చు. బుక్ అవ్వగానే మొబైల్ నెంబర్‌కు మెస్సేజ్ వస్తుంది.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్‌న్యూస్.. ఇక డబ్బులు విత్‌డ్రా చేయడం మరింత ఈజీ!










ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తికి ఆర్థిక భరోసాని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎఫ్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసింది. అయితే కొన్ని ముఖ్యమైన అవసరాల కోసం ముందుగానే పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకునే అవకాశాన్ని ఈపీఎఫ్ఓ కల్పిస్తోంది. కాబట్టి ఏఏ అవసరాల కోసం ఈపీఎఫ్‌వో డబ్బును మనం విత్‌డ్రా చేసుకోవచ్చు.. వాటిని ఇంకెలా వాడోకోవచ్చో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం.

సాధారణంగా నెలవారి ఉద్యోగం చేసే ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో పీఎఫ్ విదానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. అయితే ఈ పొదుపు డబ్బును రిటైర్మెంట్ టైంలోనే కాకుండా, కొన్ని ఎమర్జెన్సీ సమయాల్లో ముందుగానే డ్రా చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది ఈపీఎఫ్ఓ. ఇందులో ముఖ్యంగా ఇల్లు కట్టుకోవడం, కొనడం, హోమ్‌లోన్ కట్టడం కోసం ఈ డబ్బును వాడుకోవచ్చు. అయితే ఈ విదానాన్ని మరింత సులభతరం చేస్తూ ఈపీఎఫ్‌వో మరి కొన్ని మార్పులు చేసింది.

**1 / 5**

మీరు ఇంటి ఖర్చుల కోసం పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకోవాలి అనుకుంటే.. మీరు 12 నెలల పాటు ఈపీఎఫ్ సభ్యుడిగా ఉండాలి. అలా అయితే మీరు ఇంటి ఖర్చుల కోసం పీఎఫ్ డబ్బు డ్రా చేయడానికి అప్లై చేసుకోవచ్చు. అయితే కొత్త రూల్స్ ప్రకారం.. ఇంటి ఖర్చుల కోసం మీ అకౌంట్‌లో ఉన్న మొత్తం పొదుపును మీరు తీసుకోలేరు.. ఎందుకంటే పీఎఫ్ ఖాతాలో కచ్చితంగా 25 శాతం డబ్బులు ఉంచాలి.. కాబట్టి మీ మొత్తం పొదుపులో నుంచి మీరు కేవలం 75 శాతం డబ్బు మాత్రమే తీసుకోవచ్చు.




**2 / 5**

అయితే మీరు సర్వీస్ మొత్తంలో మీరు ఎన్నిసార్లు ఈ డబ్బును విత్‌డ్రా చేసుకోవాలి అనే విషయానికి వస్తే.. నార్మల్‌గా ఇల్లు లేదా ఫ్లాట్ కొనడం, స్థలం కొనడం, కొత్త ఇల్లు నిర్మాణం, హోమ్‌లోన్ కోసం, హోంర్ రెనోవేషన్ కోసం ఓ ఉద్యోగి తన సర్వీస్ కాలంలో ఈ గరిష్టంగా 5 సార్లు డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు.

**3 / 5**

అయితే గతంలో పీఎఫ్ విత్‌డ్రా కోసం బేసిక్ జీతం లేదా



దానికి నిర్దిష్ట రెట్లు ఉన్న మొత్తాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకునేవారు. కానీ కొత్త రూల్స్ ప్రకారం.. ఇంటి అవసరాల కోసం తీసుకునే విషయంలో.. జీతం కంటే సభ్యుని ఎలిజిబుల్ మెంబర్ బ్యాలెన్స్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు.

**4 / 5**

అంటే ఓ ఉద్యోగి ఖాతాలో రూ.10 లక్షల పొదుపు ఉంటే.. అందులో 25 శాతం అంటే రూ.2.50 లక్షలు మీరు పీఎఫ్ ఖాతాలోనే ఉంచాలి. మిగిలిన రూ.7.50 లక్షల పొదుపును మీరు డ్రా చేసుకోవచ్చు. అయితే, విత్‌డ్రా చేసుకునే మొత్తం అనేది ఈపీఎఫ్ రికార్డులు, నిబంధనలపై ఆధారపడి ఉంటుంది.

# బ్యాంక్ ఖాతాదారులకు భారీ గుడ్ న్యూస్ ఏటీఎం లావాదేవీలన్నీ ఫ్రీ ఛార్జీలు ఉండవ్














తమ కస్టమర్లకు ఎస్బీఐ భారీ శుభవార్త అందించింది. ఈ నెల 28 నుంచి 30 వరకు మూడ్రోజుల పాటు దేశవ్యాప్తంగా బ్యాంకులు మూతపడనున్నాయి. బ్యాంక్ ఉద్యోగ సంఘాలు సమ్మె చేపట్టనున్న క్రమంలో బ్యాంక్ శాఖలు బంద్ కానున్నాయి. ఒకవేళ తెరిచి ఉన్నా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడనుంది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు దేశవ్యాప్తంగా బ్యాంక్ ఉద్యోగ సంఘాలు సమ్మె చేపట్టనున్నాయి. ఈ క్రమంలో ఎస్బీఐ తమ కస్టమర్లకు ఊరట కలిగించింది. సమ్మె జరిగే ఈ మూడు రోజుల పాటు ఏటీఎంల్లో ఉచిత లావాదేవీలు అందించనున్నట్లు ప్రకటించింది. ఏటీఎంల ద్వారా ఎన్ని లావాదేవీలు చేసినా ఎలాంటి ఛార్జీలు విధించమని వెల్లడించింది.

**1 / 5**

ఎస్బీఐ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ చేసింది. మూడు రోజుల పాటు తమ బ్యాంక్ బ్రాంచ్‌లన్నీ తెరిచే ఉంటాయని స్పష్టం చేసింది. 28 నుంచి 30వ తేదీ వరకు దేశంలోని ఏ బ్యాంక్ ఏటీఎంల నుంచి లావాదేవీలు చేసినా ఛార్జీలను మాఫీ చేయనున్నట్లు తెలిపింది. ఎస్బీఐ ఖాతాదారులు ఏ బ్యాంక్ ఏటీఎంలను ఉపయోగించుకున్నా ఎలాంటి ఛార్జీలు విధించమని, ఉచితంగా వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు ఛార్జీలను మాఫీ చేయనున్నట్లు ప్రకటించింది

**2 / 5**

సమ్మె జరిగే మూడు రోజుల్లో బ్యాంక్ కార్యకలాపాలకు అంతరాయం కలిగే అవకాశముంది. దీంతో కస్టమర్లు ఏటీఎంల ద్వారా నగదు లావాదేవీలు నిర్వహించుకోవాలని ఎస్బీఐ స్పష్టం చేసింది. ఏటీఎం ఛార్జీల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించింది. ఛార్జీల మాఫీకి సంబంధించిన ఖచ్చితమైన నిబంధనలు, షరతుల కోసం బ్యాంక్ జారీ చేసిన ప్రకటనను తనిఖీ చేయాలని పేర్కొంది.

**3 / 5**

సమ్మెకు ముందే బ్రాంచ్ సంబంధిత లావాదేవీలను పూర్తి చేసుకోవాలని ఎస్బీఐ సూచించింది. వీలైనంత వరకు ఆన్ లైన్ సేవలను ఉపయోగించుకోవాలని తమ వినియోగదారులకు సూచించింది. ఏటీఎంతో పాటు డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలంది. ఇంటర్నెట్, మొబైల్, వాట్సప్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకోవచ్చని తెలిపింది. యూపీఐ, నెఫ్ట్, ఆర్టీజీఎస్, ఐఎంపీఎస్ విధానాల ద్వారా చెల్లింపులు చేయవచ్చంది.

**4 / 5**

అయితే 27వ తేదీన ఆదివారం బ్యాంకులను తెరిచి ఉంచాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై బ్యాంక్ ఉద్యోగ సంఘాలు .